


ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 24 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## మీరు ఇసుక సీజ్ చేస్తే.. మేం మాయం చేస్తాం..

- ఇసుక మాఫియా ఇష్ట రాజ్యం మేము ఆడిందే ఆట పాడిందే పాట
- స్థానిక పోలీసులు ఏమి చేస్తున్నట్లు



అక్రమ ఇసుక డంపును సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది



డంపు చేసిన ఇసుక మాయం చేసిన ఇసుక మాఫియా

**కృష్ణ మేజర్‌న్యూస్:** రెవెన్యూ అధికారులు ఇసుక సీజ్ చేస్తే.. మేము ఇష్ట రాజ్యాంగ ఇసుకను అక్రమంగా ,తరలిస్తామంటూ ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతు రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్న సంఘటన కృష్ణ మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని గుడేబల్లూర్ గ్రామ శివారులో మండల కేంద్రానికి వెళ్ళి ప్రధాన రహదారి పక్కన ఓ ఇట్టుక బట్టిల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపు ను మండల తహశీల్దార్ శ్రీనివాస్ సోమవారం సీజ్ చేసిన విషయం తెలిసిందే. సాధారణంగా ఇసుక అక్రమ రవాణా చేసి డంపులు చేస్తే రెవెన్యూ అధికారులు వాటిని సీజ్ చేసి ఇసుకకు వేలం వేసి, వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమచేస్తారు. ఇదిఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఓ ప్రక్రియ. అయితే దీనికి విరుద్ధంగా కృష్ణ మండలంలోని ఉన్న ఇటుక బట్టీలో మాగనూర్ మండలానికి చెందిన కరుడు గట్టిన ఇసుక మాఫియా ఓ వ్యక్తి అక్రమంగా రెండు ట్రిప్పర్లతో ఇసుక డంపు చేసిన్నట్లు మండల ప్రజలు ఎమ్మార్వో దృష్టికి తీసుకురగా ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇసుక డంపులు సీజ్‌చేశాడు. అయితే ఇసుకా సురులు మాత్రం రాత్రికి రాత్రి సీజ్ చేసిన ఇసుకను ట్రిప్పర్ల ద్వారా ఇసుక తరలించడంపై మండల వ్యాప్తం గా తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారుల అసమర్థతకు నిదర్శనం సీజ్ చేసిన ఇసుక మయ్యమైందన్ని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ శ్రీనివాస్ ను మేజర్ న్యూస్ ఫోన్ లో వివరణ కోరగా స్పందించలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల రెవెన్యూ అధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మిగతా 2లో

## కెసిఆర్ నిర్లక్ష్యానికి పడకేసిన పాలమూరు ప్రాజెక్టు

- కమీషన్ల కోసం కాలువలు మరిచారు
- ఇంజినీర్లతో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్. సమీక్ష
- జూన్ నాటికి కర్వెన రిజర్వాయర్ పూర్తి





**మహబూబ్‌నగర్ బ్యూరో మేజం న్యూస్:** మహ బూబ్‌నగర్ జిల్లా లో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పాల మూరు రంగారెడ్డి ఎత్తిపో తల పథకం మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నిర్లక్షం కారణంగా పడకే సిందని తద్వార ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకుండా చుక్క నీరు అందలేదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి ఆదేశాల మేరకు ప్రాజెక్ట్‌ల చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, కాంట్రాక్టర్లతో, అధికారులతో మంగళ వారం భూత్పూర్ మండలం కర్వెన రిజర్వాయర్ వద్ద సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో జిఎం ఆర్ మాట్లాడుతూ కృష్ణా జలాల నుండి పాలమూరు రంగారెడ్డి పథకానికి దేవరకద్ర నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల రైతాంగానికి సాగునీరు అందలేదన్నారు. నార్లాపూర్ వద్ద పంపు ఏర్పాటు చేయగా కేవలం అరగంట మాత్రమే నీటిని పంపుచేసి వదిలేశారని ఆతరువాత ప్రచారం మాత్రం కొండంతలుగా చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో అతిముఖ్యమైన కాలువల నిర్మాణాన్ని విస్మరించిన గత పాలకులు కేవలం కమీషన్ల కోసం ప్రాజెక్టు డిజైన్ తయారు చేశారన్నారు. పిఎల్‌ఆర్ కింద 676 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 80 % భూసేకరణ పూర్తయిందన్నారు. కర్వెన రిజర్వాయర్ క్రింద 13, 14, 15 ప్యాకేజీలకింద రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు 450 కోట్ల రూపాయలు కావల్సిఉందన్నారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం 32500 కోట్లు కాగా ఇప్పటివరకు 29వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అప్పట్లోనే భూసేకరణ చేసి కాలువలు నిర్మించి ఉంటే ఇప్పుడు ఇంత ఆర్థిక భారం పడేదికా దన్నారు. భూసేకరణ 200


మిగతా 2లో

## కొత్తకోట "చెత్త" మున్సిపాలిటీ..!

- పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
- రోడ్లపైనే మురుగునీరు పరుగు
- త్రాగు నీరు రావు.. వీధిలైట్లు వెలగవు
- అధికారుల నిర్లక్ష్యం... పట్టణ ప్రజలకు శాపం




**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ చెత్తతో పేరుకుపోయింది.. ఓ పక్క అధికారుల నిర్లక్ష్యం మరోపక్క హస్తవ్యస్తమైన పారిశుద్ధ్య లోపం తో పట్టణ ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు మొద్దు నిద్ర విడటం లేదు అని విమర్శలు వెళ్ళి వెత్తుతున్నాయి.. గత రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలతో కొత్తకోట పట్టణంలో పారిశుద్ధం ప్రశ్నార్థకంగా మారింది.. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను రెగ్యులర్ గా తొలగించకపోవడంతో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్ధాలతో డ్రైనేజీలు నిండుకుపోయి మురుగునీరు రోడ్లపై నుండి ప్రవహిస్తుంది. దీంతో పందుల సంచారం వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు ఆసుపత్రిలో పాలు అవుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా మున్సిపాలిటీ కార్యాలయంలో తమ కుర్చీలకు పరిమితం కావడం శోచనీయం.. మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో మంచినీరు (త్రాగునీరు) రోజువారీగా సరఫరా కావడంలేదు.. వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే మంచినీరు సరఫరా అవుతుంది... మురుగునీరు రోడ్లపైకి చేరడం వల్ల ప్రజలను రోగాల బారి నుండి కాపాడేందుకు మున్సిపాలిటీ సిబ్బంది కనీసం బ్లీచింగ్ పౌడర్‌ను కూడా చల్లకపోగా ఫాగింగ్ యంత్రాలను కూడా ఉపయోగించడం లేదు అని ప్రజలు అంటున్నారు.. మరికొన్ని వార్డులలో కనీసం వీధిలైట్లు కూడా వెలగడం లేదని గత కొన్ని నెలల నుండి వీధిలైట్లు వెలగకపోయినా వాటికి మరమ్మత్తు చేయకపోగా.. పాడైన వీధి దీపాలను మార్చడం





## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

- వంద శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, ఊరుకొండ మండలాలకు చెందిన మహిళ రైతులకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, డిఆర్‌డిఏ, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వంటనూనెల ఉత్పత్తి, కల్వకుర్తి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, వెల్దండ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా సీడ్ విత్తనాలు తయారు చేసేందుకు మహిళా రైతులను ఎంపిక చేశారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు పూర్తిస్థాయిలో సబ్సిడీపై వేరుశనగ

మిగతా 2లో

## గాయత్రీ దేవి అలంకరణలో అంబా భవానీ



**రాజోలి మేజర్ న్యూస్:** ఈరోజు (మంగళవారం) రాజోలి మండల కేంద్రంలో శ్రీమాతా అంబా భవాని దేవాలయంలో శరణన్నవరాత్రుల సందర్భంగా గాయత్రీ దేవిగా పూజలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు కుంకుమార్చన మహా మంగళ హారతి ఇవ్వడం జరిగింది .మరియు మండలంలో పచ్చర్ల గ్రామంలో ఉన్నటువంటిదుర్గా దేవి విగ్రహానికి భక్తులుభక్తీ శ్రద్ధలతో పూజించి కుంకుమార్చనలు జరిపించారు ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు ఈ యొక్క పాల్గొనడం జరిగింది

## రెండవ రోజు గాయత్రి మాత అవతారం



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో తొగటవీర క్షత్రియుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు సకల విద్యలకు ఆదిదేవత శ్రీగాయత్రిదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు పెద్దికోట్ల ఈశ్వరయ్య దంపతులు, బలుపాల సుధాకర్ దంపతులు, బలపాల రమేష్ దంపతుల, రంగం అజయ్ దంపతులు, రంగం మధు దంపతులు ఇ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం పూజారి హరిబాబు భక్తులకు తీర్థం. ప్రసాదం పంచారు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తోగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మార్కండేయ దేవాలయంలో గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో మొదటిసారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం గా రెండవ రోజు మంగళవారం అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించారు.పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో అభిషేకం, విశేష పూజలు నిర్వహించి అమ్మవారికి పులిహోర నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం మహిళా మణులచే సామూహిక కుంకుమార్చన,భక్తి గీతాలు, కోలాటాలు,సాంస్కృతిక కార్యక్రమాలు జరిపామని భక్త మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు దామ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులభాండవులు, పిల్లలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత




**అలంపూర్ మేజర్‌న్యూస్** జోగులంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం టోల్గేట్ సమీపాన మంగళవారం రవి మరియు అనిల్ ఇద్దరు కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా అతిథి హెూటల్ దగ్గర మధ్యాహ్నం అందాజ 12 గంటలు 45 నిమిషాలకు కర్నూలు వైపు నుండి అలంపూర్ చౌరస్తా వైపుఒకట్రాక్టర్ ఇసుకలోడుతో రాగా ఇది ట్రాక్టర్‌ని ఆపితనిఖీ చేసి ఇసుకను తరలించుటకు అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ తెలిపినది ఏమనగా తన పేరు బోయ మధు వెంగన్నబాయ్ గ్రామం దిన్నెదేవరపాడు కర్నూలు జిల్లా ఇసుకను తుంగభద్ర నదిలో ట్రాక్టర్లో నింపుకొని అక్రమంగా దొంగతనంగా అలంపూర్ చౌరస్తాలో ఎక్కువ ధరలకు అమ్మి లాభ పడాలని ఇసుకను తరలిస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు ఇది అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పై చట్టరీత్య చర్య గురించి దరఖాస్తు చేయగా ఉండవెల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవిష్య భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షయ రోగులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీబీచికిత్సలో పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అనిల్, డిపిఓ రేణయ్య, సి హెచ్ ఓ సుదర్శన్, ఫార్మసీ ఆఫీసర్ దిలీప్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, భవిష్య భారత్ సంస్థ ప్రతినిధులు హనుమంత్, బాలకృష్ణ, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకోట "చెత్త" మున్సిపాలిటీ..!

(మొదటిపేజీ తరువాయి)

లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు.. మున్సిపాలిటీలో వాటర్ కనెక్షన్లు ఇతర అవసరాల కోసం మునిసిపాలిటీ రోడ్లను ఇష్టానుసారంగా తవ్వి అలాగే వదిలి వేయడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి.. మున్సిపాలిటీలో పనిచేసే కొన్ని శాఖల సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. భగీరథ చౌరస్తా. మదనాపురం రోడ్డులో సరిగా వీధి దీపాలు వెలగక పోవడంవల్లతరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.. బైపాస్ నుండి వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.. ఎలక్ట్రిసిటీ. ప్లంబర్. సానిటరీ వస్తువుల సరఫరాకు సంబంధించి పలు సమస్యలు ఉన్నప్పటికీ టెండర్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేయడం లేదు కొన్ని సంవత్సరాల నుండి ఒకే ఏజెన్సీకి పలు కాంట్రాక్టులు ఉండటం వల్ల తమకు బిల్లులు కావడం లేదుఅనే సమస్యను సాకుగా చూపి మునిసిపాలిటీ పరిధిలో వీధిలైట్ల సమస్యను అలాగే నెట్టుకు వస్తున్నారని కమిషనర్ తెలిపారు.

### వార్డు ఇన్చార్జిలను నియమించి చెత్తను తొలగిస్తాం..



కొత్తకోట మున్సిపాలిటీలో అస్తవ్యస్తమైన పరిశుద్ధం గురించి మున్సిపల్ కమిషనర్ సైదయ్యను సంప్రదించగా త్వరలోనే వార్డుల వారిగా ఇన్చార్జిలను నియమించి డ్రైనేజీలలో పేరుకుపోయిన చేతన తొలగిస్తామని.. ఎలక్ట్రిసిటీ ఇతర కాంట్రాక్టర్‌లు 7 సంవత్సరాలుగా ఒకరికే టెండర్లు కేటాయించడంతో బిల్లులు రావడంలేదని వారు వీధిలైట్లను పట్టించుకోవడంలేదని కమిషనర్ సైదయ్య తెలిపారు..

**– మున్సిపాలిటీ కమిషనర్ సైదయ్య**

### అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందించడం లేదు



కొత్తకోట పట్టణంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలు ట్రాఫిక్ సమస్యలపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన వారు స్పందించడం లేదని కొత్తకోట పట్టణ బిజెపి నాయకులు కొమ్ము సురేష్ తెలిపారు. డివైడర్‌మధ్యలో ఉన్నచెట్లతో ప్రజలకు శ్వాస కోశ సమస్యలు వస్తాయని వాటిని తొలగించమని కూడా విన్నవించామని టోటల్ గా మున్సిపల్ అధికారులు పట్టణ సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సురేష్ తెలిపారు.

**– కొమ్ము సురేష్, కొత్తకోటపట్టణ బిజెపి నాయకులు**

## కెసిఆర్ నిర్లక్ష్యానికి పడకేసిన పాలమూరు ప్రాజెక్టు

(మొదటిపేజీ తరువాయి)

కోట్లతో పూర్తయ్యేదని ఇప్పుడు 1000 కోట్లు వ్యయం పెరిగిందని అన్నారు. నార్లాపూర్ నుండి ఉదండాపూర్ వరకు ప్రాజెక్టు పనులు పూర్తి కావలంటే 12 వేలకోట్లు అవసరం అన్నారు. ఈ రైతాంగానికి ఎట్టి పరిస్థితులలో సాగునీటిని అందించేందుకు జూన్ నాటికి కర్వెన రిజర్వాయర్ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మీరు ఇసుక సీజ్ చేస్తే.. మేం మాయం చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

అదేవిధంగా మండలంలో పెద్ద మొత్తంలో మొర్రం ,ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా ఉండడంతో అంతర్యమేమిటని జనాలు చర్చించుకుంటున్నారు. ఏమైనా రెవెన్యూ ,పోలీస్ అధికారులకు మాములు ముడుతున్నాయ అనే అనుమలకు కూడా తావులేదని ప్రజలనుండి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కొత్తకోట అంబా భవాని మాత





**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణంలోని దేవీ నవరాత్రుల్లో భాగంగారెండవ రోజు భక్తులకు గాయత్రీ దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అంబా భవాని మాత మహిళలు యువకులు అమ్మవారి మాల ధరించి పూజలో పాల్గొన్నారు. అమ్మవారి అలంకరణ తమిళనాడు చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక అలంకరణ దారులు చక్కగా అలంకరించారు. రెండవ రోజు పూజలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేకమైన అభిషేకాలు చేశారు. తదనంతరం భవాని మాత ఆలయ నిర్వాహకులు పొగాకు మహేష్, ప్రసాద్,అనిల్, భక్తులకు భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బతుకమ్మ వేడుకలను పూజా నిర్వహించి వివిధ శాఖల మహిళలతో పాల్గొని బతుకమ్మ ఆడి ఉత్సాహ పరిచారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగంతో పాటు బతుకమ్మ వేడుకల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , గనులు భూగర్భ శాఖ, పబ్లిక్ హెల్త్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలు దిగ్విజయం చేశారు

## శ్రీ గాయత్రీ మాత అలంకారంలో వాసవి మాత

**మల్దకల్ మేజర్‌న్యూస్:** దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం అమ్మవారిని శ్రీ గాయత్రీ మాతగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి రవి చైతన్య ప్రద్యుమ్నులు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాన్నము నివేదన చేశారు. మంగళవారం పూజా దాతలు పల్లా ఈశ్వరయ్య పల్లా నర్సింహయ్య గణేకల్ వీరేష్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తీశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



విత్తనాలను అందిస్తున్నామని మొదటగా కల్వకుర్తి నుండి ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, 11400 రూపాయలు ప్రభుత్వమే భరిస్తూ సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఈ విత్తనాలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు, కల్వకుర్తి మండలానికి 1500 ఎకరాలకు, వెల్దండ మండలానికి 1250 ఎకరాలకు, ఎకరాకు 90 కిలో చొప్పున మహిళా రైతులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఒక రైతుకు ఒక ఎకరాకు మాత్రమే వేరుశనగ విత్తనాలను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ స్కీం ఆరు సంవత్సరాల వరకు ఉంటుందని మనం వేసుకున్న పంటతోనే సీడ్ విత్తనాలు తయారు చేసుకునే అవకాశం వచ్చిందన్నారు, వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు, కల్వకుర్తి మండలానికి చెందిన 60 మంది రైతులకు మూడు కోట్ల రూపాయలు, వెల్దండ మండలానికి చెందిన 31 మంది రైతులకు కోటి యాభై లక్షల రూపాయలు రైతు బీమా డబ్బులును ప్రభుత్వము అందించినట్లు తెలిపారు, అదేవిధంగా 2 లక్షల లోపు ఉన్న రైతులకు రైతు రుణమాఫీ జరిగిందన్నారు, ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేశామన్నారు, యూరియా గతంలో కంటే ఎక్కువగా అందజేసినట్లు తెలిపారు, యూరియా కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతిరోజు యూరియా సరపర అవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, కల్వకుర్తి ప్రాంత వాసైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు, అన్ని విధాలుగా కలకుర్తి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం 200 కోట్లతో 20 ఎకరాలలో రాష్ట్ర ప్రభుత్వం సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు, ఈ ప్రాంత అభివృద్ధి చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అనంతరం మహిళా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వంద శాతం సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ విత్తనాలను ఇతరులకు ఇవ్వరాదని, వృధా చేయరాదని స్వయంగా పంట వేసి సీడు విత్తనాలు తయారు చేయాలని మహిళా రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఏ డి ఏ కిరణ్ కుమార్, డిపిఎం సంతోష్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, రమ కాంత్ రెడ్డి, కొండల్, కృష్ణ, రాజశేఖర్, ముజ్జు, నాయకులు సురేందర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, మోతిలాల్ నాయక్, వెంకటయ్య గౌడ్, వెంకటయ్య యాదవ్, మార్కెట్ సెక్రెటరీ శివరాజ్, ఏఓలు సురేష్, మంజుల, అక్రిషిట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సాయికుమార్, ఏఈఓ లు, మహిళా రైతులు, తదితరులు ఉన్నారు.

## దేవినేని పల్లి గ్రామంలో ప్రతి రైతు పండించే పంటలను నమోదు చేసుకోవాలి : ఏఈఓ జానకిరామ్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** పెద్దకార్పాముల క్లస్టర్ పరిధిలో గల దేదీనేనిపల్లి గ్రామంలో మంగళవారం పంటల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి %ూజుూ% జానకిరామ్ రైతులు సాగు చేసిన పంట పొలాలను స్వయంగా పరిశీలించి, పంటల నమోదును చేపట్టారు .రైతులందరూ తప్పనిసరిగా తమ వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పంటలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పంటల నమోదు ద్వారా రైతులు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే అవకాశముందని జానకిరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పబ్బాల కాసిం, వెంకటయ్య, అశోక్, మాగిని చిన్నమ్మ, వల్లపు నిరంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించిన బజరంగ్దళ్ నాయకులు : కేసునమోదు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** మండలపరిధిలోని జాజాపూర్ గ్రామసమీపంలో ద్వారక స్కూల్ ముందు ఉన్న వ్యవసాయ పొలంలోకి ఆటోలో గోవులను మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో తరలిస్తున్న వ్యక్తులను జాజాపూర్ బజరంగ్దళ్ నాయకులు అడ్డగించి ప్రశ్నించారు. దీంతో ఆటో డ్రైవర్ గోవులను తరలిస్తున్న వ్యక్తులను ప్రశ్నించగా వారు పొంతనలేని సమాధానం ఇచ్చారు. విషయాన్ని గమనించిన బజరంగ్ నాయకులు ఆటోలో ఉన్న గోవులతో ఆ గోవులను నారాయణపేట పోలీస్ స్టేషన్కు తరలించి ఆ వ్యక్తులపై కేసునమోదుచేయించారు. జాజాపూర్ బజరంగ్ దళ్ గ్రామ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకుల సహకారంతో ఆ గోవులను గోశాలకు తరలించారు. బజరంగ్దళ్నాయకులను నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ కమిటీ సభ్యులు అభినందించారు. జాజాపూర్ గ్రామ బజరంగ్దళ్ కమిటీ సభ్యులు, గోసంరక్ష డినరేష్ అయ్యప్ప బాలుతో పాటు నారాయణపేట జిల్లా గో సంరక్ష కమిటీ సభ్యులు సందీప్ శ్రావణ్ వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగాహెల్త్ క్యాంప్



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** నారాయణపేట మండలం కోటకొండ ప్రభుత్వ ఆసుపత్రి లో స్వస్థ నారి సశక్తు అభియాన్లో భాగంగా మంగళవారం మెగాహెల్త్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ప్రతిభా భారతి ప్రారంబించి మాట్లాడుతూ ప్రజలు వారి ఆరోగ్యంగా పట్ల జాగ్రత్తగా ఉండా లని ప్రజలకు సూచించారు, అక్టోబర్ 1 వరకు ఈ క్యాంపులు కొనసాగుతాయని ప్రజలు ఈ క్యాంప్ మెగా క్యాంపులను ఉపయోగించుకోవాలని అన్నారు, వారికి ఎలాంటి సమస్యలున్న ఇక్కడ స్పెషలిస్టులు వచ్చి వారి వ్యాధులను గుర్తించి వారికి తగ్గట్టుగా ట్రీట్మెంట్ ఇస్తారని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు, అలాగే డెంటల్ మానసిక వ్యాధి నిపుణులు, జనరల్ ఫిజీషియన్, ఆర్థో పిడిషన్, ఇలాంటి స్పెషలిస్ట్ డాక్టర్లు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగు తుందని తెలిపారు. ఈ క్యాంపులో కావలసిన వారికి అన్ని రకాలైన వ్యాధులకు స్పెషలిస్టులు రావడం జరుగుతుందని వారికి పూర్తి స్థాయి మందులు ప్రభుత్వ ఆసుప త్రిలోనే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్పెషలిస్టు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇందిరా, డాక్టర్ బస్వరాజ్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ మంజూరు అహ్మద్, సూపర్వైజర్ సరస్వతి, లక్ష్మి,ఫార్మసిస్ట్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్, ఏఎన్ఎం అనురాధ సుజాత, నారాయణమ్మ నిర్మల, ఆశ వర్కర్లు అంజమ్మ కృష్ణవేణి, వెంకటేశ్వరి, నరసమ్మ లు పాల్గొన్నారు,

## నేడు పియూలో జాతీయ సేవా పతాక దినోత్సవ వేడుకలు



**మహబూబ్నగర్ పియు మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ సెమినార్ హాలులో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. జాతీయసేవ పథకం దినోత్సవం వేడుకల లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు నేడు అతిథులచే బహుమతులు ప్రధానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ చిన్నా దేవి, డాక్టర్ శివకుమార్ సింగ్ పాల్గొన్నారు.

## అంగన్వాడి నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వాడాలి

**- సిడిపిఓ దమయంతి**



**లింగాల, మేజర్న్యూస్:** పోషకాహా రంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, అంగన్వాడి నుంచి వచ్చే పోషకాహారాలను తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి అన్నారు. మంగళవారం మండల పరిది లోని అంబటిపల్లి సెక్టర్ సూపర్ వైజర్ సునీత ఆధ్వర్యంలో కొత్తకుంట పల్లిలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడి నుంచి వచ్చే పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. బాలింతలు పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలని క్రమం తప్పకుండా పిల్లల బరువు చూసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారంతో పాటు ఆకుకూరలు, పల్లి పట్టీలు, గుడ్డు, ఆకుకూరలు తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని అన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డల ఎదుగుదల కోసం తప్పనిసరిగా మంచి పోషకాహారం అలవాటు చేయాలని సూచించారు. జింక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయరాదని అన్నారు. చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలపై కిశోర బాలికలు,బాలింతలు ,గర్భిణీలకు అవగాహన కల్పించారు. పోషణ మాసోత్సవంలో వివిధ రకాల కూరగాయలతో పాటు ఏర్పాటు చేసిన స్టాల్ ని తిలకించి వాటి గురించి గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. గర్భిణీలకు సీమంతం పసిపిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంబటి పల్లి సెక్టర్ సూపర్వైజర్ సునీత, ఐసిడిఎస్ పోషణ భీ పడాయి భీ కోఆర్డినేటర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు కవిత, శ్రీలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా కూలీలు !

**- కూలీలకు అడ్డాగా మారిన మహబూబ్ నగర్- తాండూరు ప్రధాన రహదారి**

**- శివాజీ చౌక్ కూడలిలో గుంపులుగా కూలీలు**

**- పోలీసులు దృష్టి పెట్టాలి**



**కోస్గి మేజర్ న్యూస్:** నిత్యం రద్దీగా ఉండే రహదారి,వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు, ఐదు రోడ్ల ప్రధాన కూడలి, ఉదయం నుండి ప్రజలు కార్యకలాపాలు సాగేంచేందుకు కోస్గి పట్టణానికి వస్తుంటారు.కోస్గి పట్టణం లోని శివాజీ చౌరస్తాలో రోజువారి పనుల నిమిత్తం రోడ్డుకు అడ్డంగా కూలీలు నిలబడి ప్రజలకు ఇబ్బందిగా మారుతున్నారు.ఐదు రహదారులు కలిగిన కూడలిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వస్తుంటాయి. పరిసర గ్రామాల నుండి వందల సంఖ్యలో అడ్డా కూలీలు పనుల నిమిత్తం కోస్గికి పని కోసం వస్తుంటారు.ప్రధాన రహదారిపై నే నిలబడి పనుల కోసం నిలబడి వుంటారు .వచ్చే పోయే వాహనాలకు దారి లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న కూలీలు మాత్రం రోడ్డుపైనే అడ్డంగా నిలబడి ఉండటం వల్ల అనేక మంది బైకుల పై వెళ్లే వారు కిందపడ్డా సంఘటనలు అనేకం ఉన్నాయి.ఉదయం వేళలో స్కూల్ కు వచ్చే స్కూల్ బస్‌లు,వాహనాలు అధికంగా ఉంటాయి. ఉదయం 8 గంటలకే వారు అడ్డా మీదికి చేరుకొని పనికోసం నిరీక్షిస్తారు. తాండూరు వైపు నుండి వచ్చే వాహనాలు అధికమైన వేగంతో వస్తుంటాయి కావున భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పోలీస్ అధికారులు స్పందించి రహదారిపై ఉన్న కూలీలను అక్కడ నుండి వేరే చోటికి మార్చి ప్రమాదాలను నివారించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

## క్రీడలతో శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం

**- కల్వకుర్తి సీఐ.నాగార్జున**

**- జిల్లా యువజన అధికారి కోటా నాయక్**




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** క్రీడలతో శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని కల్వకుర్తి సీఐ.నాగార్జున, జిల్లా యువజన అధికారి కోటా నాయక్ అన్నారు. కల్వకుర్తి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు స్థానిక జై ప్రకాశ్ నగర్ లోని తెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పరుగుపందెం పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కల్వకుర్తి సీఐ.నాగార్జున, ఎస్.ఐ మాధవ రెడ్డి,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కోట నాయక్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా సిఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు, జిల్లా యువజన అధికారి కోటా నాయక్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం పై వివరణ, మై భారత్ పోర్టల్ లో యువత రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ మద్యం,డ్రగ్స్ కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని మాదకద్రవ్యాలను స్వీకరించే వారి పై చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు, అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ సేవా బృందం సభ్యులు హర్షిత్, కళాశాల లెక్చరర్స్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కబడ్డీ సౌత్ జోన్ క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్నగర్పియూ మేజర్న్యూస్:** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో సౌత్ జోన్ కబడి క్రీడాకారుల ఎంపిక పోటీలను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,పియులో ఉన్న మంచి క్రీడా సదుపాయాలు వాడుకొని, ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ క్రీడాకారుల యొక్క సామర్థ్యాలు మెరుగుపరుచుకుని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి పాలమూరు విశ్వవిద్యాలయానికి బంగారు పథకాలు సాధించి జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయ పేరు నిలబెట్టాలని అన్నారు. జాతీయస్థాయిలో విజయం సాధించే విధంగా ప్రాక్టీస్ ను మెరుగుపరుచుకోవాలని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,క్రీడలలో పాల్గొనడం అనేది ఒక గొప్ప గౌరవం. క్రీడలు మనిషికి కేవలం విజయాన్నే కాకుండా పట్టుదల, జట్టుతో కలిసి పనిచేసే నైపుణ్యం వంటి విలువలను నేర్పిస్తాయి అన్నారు. క్రీడా మైదానంలో విజయం సాధించాలంటే శ్రమ, నియమం, నిబద్ధత తప్పనిసరి అన్నారు. గెలవడం ఒక లక్ష్యం అయితే, తన శక్తి మొత్తాన్ని వినియోగించడం అసలైన విజయం అన్నారు.విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తూ క్రీడల్లో పాల్గొని కళాశాల, విశ్వవిద్యాలయం గౌరవాన్ని మోస్తున్నారన్నారు.ప్రతి మ్యాచ్ ను, ప్రతి క్షణాన్ని, ప్రతిభ ను నిరూపించుకునే అవకాశం గా భావించండి అన్నారు.సాధన లేకుండా విజయం రాదు, ఆత్మవిశ్వాసం లేకుండా సాధన ఫలించదు.కాబట్టి ధైర్యంగా, నిబద్ధతతో, క్రీడా స్ఫూర్తితో ఆడి విశ్వవిద్యాలయ పేరు ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలపాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఎస్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యభాస్కర్ రెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు, మహబూబ్ నగర్ జిల్లా కబడి అసోసియేషన్ ప్రెసిడెంట్ కురుమూర్తి, పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కాలేజీల కబడ్డీ క్రీడాకారులు సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ రోజు పూజలో పులిజాల శ్రీనివాసులు, మాకం మల్లయ్య, గంజి వెంకటేష్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేశారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు బతుకమ్మలు ఆడారు. మొదటి రోజు కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలలో లక్కీ డిప్ ద్వారా వనం లక్ష్మి, గంజి వరలక్ష్మి, కర్నాటి బాలమణి లకు మహిళ సంఘం ఆధ్వర్యంలో చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, మల్లయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతి లు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరీ దేవిగా వాసవి మాత

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సాయి బాలాజీ సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ తేదీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం వాసవి మాత రెండవ రోజు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా కట్టెపొంగలితో నైవేద్యం సమర్పించారు. ఉదయం 8గంటలకు నిర్వహించి నవిశేష పూజలకు దంపతీయుక్తంగా, భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మచిపెద్ది శివకుమార్ మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు అనంతరం ఆలయ అర్చకులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోలోజు సత్యంతో పాటు వారి బృందాన్ని ఉత్సవ కమిటీ సన్మానించారు అదేవిధంగా ఈ ఉత్సవాలు నిర్వాహణకు సహకరించిన దాతలను కూడా సన్మానించారు పూజా కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు సాయి బాలాజీ సిండికేట్ పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి దేవి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవ రోజు అమ్మ వారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రమేష్ బాబు తెలిపారు, ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కల్వకుర్తి ఎస్పీ ఆర్ స్కూల్ విద్యార్థులచే అష్టలక్ష్మీ, లలిత సహస్రనామ పారాయణం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్, పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాసశేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు, సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## పేట శక్తి పీఠంలో శ్రీ గాయత్రీ హెూమంబి అన్నదానం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం - శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్న వరాత్రి బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయాత్రిగా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి హెూమం వైభవంగా నిర్వహించారు. హెూమములో శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు నంది రాజశేఖర్ రేణుక దంపతులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి మహా నైవేద్యం సమర్పణ చేశారు. ఈ సందర్భంగా, భక్తులకు అన్నదానం చేశారు. ప్రముఖ తెలుగు సీరియల్ నటి విష్ణుప్రియ స్వయంగా భక్తులకు వడ్డించారు .అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం వనపర్తి ప్రజలకు ఒక వరం

- కళాశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు.. అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం
- సీఎం రేవంత్ రెడ్డి
- వెల్టూరు. కడుకుంట్ల. వనపర్తి మైనార్టీ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి
- సీఎంతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భేటీ
- పలు అభివృద్ధి పనులపై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** పాలిటెక్నిక్ కళాశాల వనపర్తి పట్టణ ప్రజలకు ఒకవరం లాంటిది అనికళాశాలలో విద్యార్థులకోసం మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు.. కళాశాల భవనాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దేందుకు మరమ్మతులు చేయించేందుకు నిధులు మంజూరు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి హామీఇచ్చారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గతంలో కనివిని ఎరుగని రీతిలో నేడు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందు తుందనడంలో అతిశయోక్తి లేదు ఈ క్రమంలో మంగళవారం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికితీసుకువెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వనపర్తి లోని విద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానం తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికి మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే అనుమతులు జారీ కానున్నట్లు ఎమ్మెల్య తెలిపారు

# పార్టీ పటిష్టతే ధ్యేయంగా పని చేస్తా

**- సన్మాన సభలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేటజిల్లాలో బిజెపి పటిష్టం చేయడమే ధ్యేయంగా పని చేస్తానని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి వెంకట శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మి తో పాటు జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణను మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామానికి కేంద్ర ప్రభు త్వం పథకాలు తీసుకు వెళతామని అన్నారు. దేశం బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ నాయక త్వంలోనే అభివృద్ధి సుస్థిరత ఉంటుందని అన్నారు. అందుకోసం పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. తమకు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి,కార్యదర్శి పదవి దక్కడనికి కృషి చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు,ఎంపి.డి కే.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ వారిని సన్మానించి మాట్లాడుతు పార్టీని మరింత గా మహిళల్లో కి చొచ్చుకు పోయేలా కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహిళల మద్దతు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చాజిల్లా, పట్టణ నాయకులు లలితా వెంకట్‌రెడ్డి, వేంకటేశ్వమ్మ, యాదమ్మ, మండల బిజెపిఅధ్యక్షులు జ్యోతిసాయిబన్న, సుజాత, నాయకులు కృష్ణ, వెంకట శ్యామ్ సుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యానికి క్రీడలు దోహద పడతాయి

**- ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులను అభినందించిన రాజ్‌కుమార్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడలు శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదప డుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణ పేటలోని కేశవ్ మాస్టర్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కు చెందిన కరాటే విద్యార్థులు ముంబై భీమండిలోని పద్మ శాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన కరాటే టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఐదుగురు మొదటి బహుమతి పొందారు. ఇందులో కరాటే విద్యార్థులు రాకేష్, ఆరాధ్య, భాను, శివశంకర్, భవనేష్ లు బహుమతులు సాధించారు. పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులను మంగళవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయ ణపేటలో అభినందించి మెడల్స్, సర్టిఫికేట్లను బహూకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను, కరాటే మాస్టర్ అశోక్ లను రాజ్ కుమార్ రెడ్డి అభినందించారు. క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించి నారాయణపేటకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద్, శ్రీదేవి, కరాటే విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిడిపిఓ భాగ్యమ్మకు వినతిపత్రం అందజేశారు, అంగన్వాడీ ఉద్యోగులంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆంజనేయులు తెలిపారు, ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలని విద్యాబోధన కూడా బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలన్నారు, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని ఒకే ఆన్లైన్ అప్ ఉండాలని 5జీ నెట్వర్క్ తో కూడిన సెల్ ఫోన్లు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేలు ఇవ్వాలని ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ మేరకు గతంలో చేసిన 24 రోజుల సమ్మె వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని కాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ ప్రధాన కార్యదర్శి పద్మ, అధ్యక్షురాలు శోభవతి, కోశాధికారి జయమ్మ, నాయకురాలు కృష్ణవేణి, మాధవి ,సుజాత, నారాయణమ్మ తదితరులు ఉన్నారు.

## మండల రెడ్డి సేవా సమితి విస్తృతస్థాయి సమావేశము



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** క్యాతన్‌పల్లి గ్రామ సమీపంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి గుడి ఆవరణలో జరిగిన రెడ్డి సేవా సమితి విస్తృత స్థాయి సమావేశానికి రామ్ రెడ్డి మండల కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు వెంకటరమరెడ్డి మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు జి రాఘవేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి లు హాజరై మండల కమిటీ నూతనంగా ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి మండలంలోని 20 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మరియు రెడ్డి బంధువులు హాజరై నూతనంగ సి బాలచంద్ర రెడ్డి మండల అధ్యక్షులుగా, సూర్య కిష్టారెడ్డి కార్యదర్శిగా, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులుగా, కోశాధికారిగా వెంకటరెడ్డి సహాయ కార్యదర్శులుగా భీమ్ రెడ్డి రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల రెడ్డి బంధువులు హాజరయ్యారు.

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం : అంగన్వాడి టీచర్ అలివేలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** సమ తుల్య ఆహారంతోనే ఆరోగ్యమని అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు. మంగళవారం కల్వ కుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ బీ పద్దై బీ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ అలివేలు మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గ్రుడ్లు, చిరుధాన్యాలు సమతుల్యంగా తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు, గర్భవతులు, చిన్నపిల్లలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అనిత, సౌందర్య, సాబేర, నసీం తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ : ఏడిఏ సంగీత లక్ష్మి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లో ఎరువుల, పురుగు మందులు విత్తనాల దుకాణాలను మంగళ వారం ఏడిఏ సంగీత లక్ష్మి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేయాలని తెలిపారు. ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని,అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె రాజశేఖర్, గోవిందప్ప పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో మంగళవారం రైతు వేదిక నందు డ్రాగన్ ఫ్రూట్ పంట యొక్క సాగు వివరాలు గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది.అదే విధంగా గ్రామంలోని పత్తి పంటలను మరియు పంట నమోదు కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి పంటను పరిశీలించి తగు సూచనలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్,మండల వ్యవసాయ అధికారి జె. రాధ,వ్యవసాయ విస్తరణ అధికారులు కే.విమల, సి.వినోద్ కుమార్,గ్రామంలోని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

**- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆవుల నరేందర్**

**- సూపర్ జైన్స్ క్రికెట్ టీం క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత**



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడలను ప్రోత్సహిస్తే రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు మంచి అవకాశాలను అందుకుంటారని మండల స్థాయిలో క్రీడలను నిర్వహించడం ద్వారా యువకుల్లో ఉత్సాహం, ఉల్లాసం నెలకొంటుందని, అలాగే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, చెన్నా రెడ్డి, ఆవుల నరేందర్, తదితరులు అభిప్రాయపడ్డారు. బిఆర్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను పురస్కరించుకొని మంగళవారం పెద్దయ్యపల్లి చౌరస్తాలో సూపర్ జైన్స్ టీంకు కావాల్సిన క్రికెట్ డ్రెస్సుతో పాటు ఇతర ఖర్చులు భరిస్తున్నట్లు స్పాన్సర్షిప్ టీం యజమాని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల నరేందర్ తెలిపారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే బిఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం పన్నెండు టీమ్‌లు పాల్గొంటున్నాయని, క్రికెట్ క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు నిర్భకులు కృషిచేస్తున్నారని క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా ముగించేందుకు కృషిచేస్తామని ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ కు శ్రీకారం చుట్టిన నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, రాజాపూర్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, గోపాల్ రెడ్డి, నాగేందర్ నాయక్, ఆవుల నరేందర్, శ్రీనివాస్ చారి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ పీహెచ్‌సీలో ఘనంగా బతుకమ్మ ఉత్సవం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** బతుకమ్మ సంబరాల్లో భాగంగా మంగళవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముద్దపప్పు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ చుట్టూ సిబ్బంది పాటలు పాడుతూ, నృత్యాలతో ఆడిపాడి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. జయచంద్ర మోహన్, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సాహాన్ని నింపారు. ఆయన మాట్లాడుతూ %-% బతుకమ్మ పూల పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ పండుగలాగే ప్రజాసేవలోనూ సిబ్బంది ఐక్యంగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. శైలజ, వైద్యాధికారి డా. రామవత్ సంతోషి సహా పలువురు అధికారులు పాల్గొని సిబ్బందిని అభినందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సూపర్వైజర్లు విజయ్‌కుమార్, నర్సింలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సమష్టిగా సహకరించారు. బతుకమ్మలో గుమ్మడికాయ, ముద్దపప్పు, ఆకుకూరలు, రాగిజావ వంటి సంప్రదాయ వంటకాలను సద్దుగా పెట్టి పండుగ వాతావరణాన్ని అలరించారు. పూల సోయగం, సాంప్రదాయ గేయాలు, నృత్యాలతో ఊట్కూర్ పీహెచ్‌సీ వాతావరణం పండుగ మయంగా మారింది.

## గ్రామీణప్రాంత యువకుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**- నేడే బీఆర్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**- పాల్గొననున్న 12 క్రికెట్ టీంలు**



**బాలానగర్ మేజర్ న్యూస్:** గ్రామాలలో ఉన్న యువకుల నైపుణ్యాలను వెలికి తీసేందుకే క్రికెట్ టోర్నమెంట్‌నిర్వహణచేస్తున్నామని బాలానగర్, రాజాపూర్ మండలాలకు సంబంధించిన బిఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి మండలలకు సంబంధించిన వివిధ పార్టీల నాయకుల, ఇతర దాతల సహాయ సహకారాలతో ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయబోతు న్నామని తెలిపారు. ఐపీఎల్ టోర్నమెంట్‌ను తలదన్నే విధంగా తాము బిఆర్పిఎల్ టోర్నమెంట్ను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకుల్లో ప్రతిభాను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి ప్రైజ్ మనీ లక్ష, ద్వితీయ బహుమతి యాభై వేల రూపాయలు, తృతీయ స్థానంలో ఉన్న జట్టుకు ఇరవై ఐదు వేల రూపాయల ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి, అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, టీం యజమానులు క్రీడాకారులు ఆయా గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.

## బోనస్ హామీ నిలబెట్టని కాంగ్రెస్ ప్రభుత్వంపై యాసంగి రైతుల ఆగ్రహం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి పంటపై క్వింటాల్‌కు రూ 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు రైతులకు ఒక్క పైసా కూడా అందకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బోనస్ కోసం ఎదురుచూస్తున్న రైతులు మంగళవారం ఊట్కూర్ వ్యవసాయాధికారి (ఎ.ఓ) గణేష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు.రైతులు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం తమ జీవితాలతో ఆటలాడటమేనని ఆరోపిస్తూ, బోనస్‌ను వెంటనే మంజూరు చేయాలని ఎ.ఓ కి వినతి పత్రం అందజేశారు. రైతు కోరం శివరాజ్ మాట్లాడుతూ, ప్రతి ఎన్నికల్లో మమ్మల్ని ఆశలతో మోసం చేస్తున్నారు. అమలు కాని హామీలు మాకు తీవ్రమైన దెబ్బతీశాయి. ఇప్పుడు మా పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు.మరో రైతు మోట్కూర్ వెంకట్ రెడ్డి హెచ్చరిస్తూ, బోనస్ కోసం ఇక ఎంతకాలం ఎదురుచూడాలి ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోకపోతే మేము ఉద్యమం తప్ప మిగిలేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కోరం శివరాజ్, బడ్కల్ అశోక్, మోట్కూర్ వెంకట్ రెడ్డి, కుర్వ సిద్ధాప్ప, కుర్వ అశోక్, మోట్కూర్ సంతోష్ రెడ్డి, వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ గోపాల్పేట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ సమీపంలో ఉన్న గాయత్రి బిఈడి కాలేజీ లో రక్తదాన శిబిరం నిర్వహించారు దాదాపు 30 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మండల ఇన్చార్జి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధు హాజరై మాట్లాడుతూ దేశంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం అవసరమని అందుకు అవసరంగా చిన్న పిల్లలకు మహిళలకు అంగన్వాడీల కేంద్రం ద్వారా కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారం సరఫరా చేస్తున్నారని అందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పెద్దిరాజు రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ యాదవ్ మండల సీనియర్ నాయకుడు అశోక రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి రాజేందర్ రెడ్డి తదితరులున్నారు

సూర్య
www.suryaa.com
బుధవారం
24 సెప్టెంబర్ 2025

## ఇటుక ధరలను తగ్గించండి అధికారులతో మొరపెట్టుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు

### ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు బి మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలో భాగంగా అర్హులైన పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లను నిర్మించుకునేందుకు ఇటుక అవసరమై ఉన్నది గత వారం వరకు 13 వేల రూపాయలు అమ్మేవారు అన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లను ఆసరా చేసుకుని ఏకంగా 16 వేల నుండి 18 వేల వరకు రేట్లు పెంచడం విడ్డూరంగా ఉందని ఆవేదన చెందారు. నిరుపేదలైన మాకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే ఇటుక బట్టి యజమానులు మాపై భారం మోపడం సరైనది కాదని అన్నారు. అధికారులు వారిపై చర్యలు తీసుకుని నిరుపేదలైన మాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది . తహసిల్దార్ జెకె మోహన్ సానుకూలంగా స్పందిస్తూఇటుక బట్టి యజమానులతో మాట్లాడి న్యాయం చేకూరుస్తానని భరోసా కల్పించినందుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు బి,మహేందర్ నాయుడు, ప్రభాకర్, ఉప్పరి దేవేందర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలంపాడ్ నూతన పునరావాస ఆర్ ఆర్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని ర్యాలంపాడ్ గ్రామ నూతన పునరావాస కేంద్రాన్ని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పునరవాస కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, అందరూ కూడా వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని అనంతరం అధికారులతో మాట్లాడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు అతి తొందరలో పునరావాస కేంద్రం ఆర్ ఆర్ సెంటర్ లో సమస్యలు పరిష్కరించాలని మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, నాగన్న, పంచాయతీ కార్యదర్శి, విజయ్, పురుషోత్తం రెడ్డి, రంగన్న, రంగ రెడ్డి,అంపన్న, తిమ్మప్ప, నర్సింహులు, అధికారులు, గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన : వీధిలోకి గ్రామపంచాయతీ ట్రాక్టర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత 20 రోజుల నుంచి చెత్త ట్రాక్టర్ డీజిల్ లేక మూలపడ్డ పంచాయతీ ట్రాక్టర్ నడకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడినే ఉండడంతో పారిశుద్యం అస్తవ్యస్తంగా మారింది. దీంతో కనీసం ట్రాక్టర్ కు డీజిల్ పోయించుకోలేని స్థితిలో గ్రామపంచాయతీ ఉండడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదని, చెత్తను దూరప్రాంతానికి తరలించే అవకాశాలు రాకపోవడంతో గ్రామస్తులు అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. దీంతో గ్రామస్తులు తమ సమస్యను ఈనెల 20 తేదీన సూర్య నేటి దినపత్రిక కు వివరించడంతో ప్రత్యేక కథనాన్ని ఇవ్వడం జరిగింది. సూర్యలో కథనం ప్రచురితం కావడంతో మంగళవారం అధికారులు స్పందించి ఉదయాన్నే పంచాయతీ ట్రాక్టర్ వీధిలోకి వచ్చి చెత్త సేకరించడంతో గ్రామ ప్రజలు సూర్య నేటి దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లంబాడీల బేరి సభను అడ్డుకుంటాం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 26న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే లంబాడీల బేరి సభను అడ్డుకుంటామని వనపర్తి జిల్లా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్ కలెక్టర్ ఆఫీస్ కోసం బంజారా భూములను 200 ఎకరాలు లాక్కున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ షెడ్యూల్ ట్రైబ్ లో 36 తెగలను కలుపుకొని టీ జాబితాల కింద ఎస్టీలుగా గుర్తించిన ఘనత కాంగ్రెస్ పార్టీని అన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### - సిఐటియు మండల కార్యదర్శి దశరథ నాయక్
### - డిమాండ్లతో వినతిపత్రం ఎంపీడీవోకు అందజేత



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం అన్నారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ వేతనాలు అందక గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. దసరా పండుగ సందర్భంగా కార్మికులు ఆనందంగా పండగ జరుపుకునేలా వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.రెండు సంవత్సరాలుగా సబ్బులు, నూనె, డ్రెస్సులు, శానిటైజర్‌లు ఇవ్వకపోవడం దురదృష్టకరమని, ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అకౌంట్లలో జమ అయ్యేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికుల తొలగింపులు నిలిపివేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో యూనియన్ మండల అధ్యక్షుడు బాలస్వామి, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, ఆనంద్, మదిలేటి, మల్లయ్య, ఎల్లమ్మ, బలం, మైసమ్మ, గౌరమ్మ, సకిన, వేగం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



**గుండుమాల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని గుండుమాల్ మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు.అనంతరం జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి మెమోరండం అందించారు.అనంతరం గ్రామపంచాయతీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు జె.రాములు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 వేలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల తదితరుల వర్కర్స్ తమ హెూదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ఆరోపించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, సుప్రీం కోర్టు,హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్‌కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రాట్యుటీగాని, ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదని తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, మల్లయ్య, కాశప్ప, తిరుమలయ్య, మొగులప్ప, తిరుమలప్ప, మాసప్ప, దస్తయ, కృష్ణయ్య, కిష్టయ్య, వెంకటయ్య, అశప్ప, చంద్రప్ప, గంగప్ప, చంద్రప్ప, లాలప్ప, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హెవీ వెహికల్స్ వల్ల పొంచి ఉన్న ప్రమాదాలు



**రాజోలి మేజర్ న్యూస్:** పరిమితికి మించి ఇసుక తరలింపులు నిర్వహిస్తున్న పట్టించుకోని అధికారులు.... బి టి రోడ్డువేసి మూడు సంవత్సరాలైనా కాలేదు ప్రతిపాదిత రోడ్డు (సుంకేసుల రిజర్వాయర్ నుంచి కోయిల్ దిన్నెవరకు) మధ్యలోనే ఆగిన విషయం తెలిసిందే కొత్త రోడ్డు అప్పుడే శిథిలావస్థ చేరడంతో బస్సులు స్కూల్ బస్సులకు ప్రమాదాలు జరుగుతే ఎవరిది బాధ్యత అధికారుల పర్యవేక్షణ శూన్యంగా మారిన రాజోలి మండలం రాజోలి మండల కేంద్రంనుండి పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్నా కనీస మైనింగ్ డిపార్ట్మెంట్ గాని, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కానీ తిరిగి చూడకపోవడంతో రోడ్లన్నీ గుంతలు మయంగా మారిపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను తరలిస్తూ కాంట్రాక్టర్లు, ప్రభుత్వ నాయకులు తమ జేబులు నింపుకునే ప్రయత్నంలో భాగంగా ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి ఇసుకను అందించకుండా అక్రమ దందాకు శ్రీకారం చుడుతున్నారు. ఏది ఏమైనా మైనింగ్ డిపార్ట్మెంట్ జిల్లాలో ఉందా, దానికి సంబంధించిన అధికారుల పర్యవేక్షణ కనపడుతుందా అంటే అది శూన్యమేనని బిజెపి జోగులాంబ జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి అంటున్నారు. ఎన్ని మార్లు మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం చలనం కూడా లేకపోవడం రాజోలి మండల ప్రజలు చేసుకున్న దురదృష్టంగా భావిస్తున్నాం. రోడ్ల హెవీ వెహికల్స్ తిరిగి గుంతలుగా మారుతుంటే నిత్యం ఈ రహదారులపై స్కూల్ బస్సులు, అనేక వాహనాలు తిరుగుతూ ఉంటాయి అవి ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులకు కనిపించవా, ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తే నిరసనలకు కూడా వెనకాడమని సంఘాల సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈ రాజోలి మండల బిజెపి అధ్యక్షుడు శశికుమార్, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, తిరుమలేష్, జిఎం రాము, ఈసీ ఆంజనేయులు, మల్లేష్, రాజేష్, కొంకతి రాము తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు: సిపిఐ




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. మంగళవారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వినాదం అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఎసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో ఘణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎస్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న మాజీ మంత్రి కేటీఆర్ అచ్చంపేటకు రాక - కేటీఆర్ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఈనెల 28వ తేదీన మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అచ్చంపేటకు రానున్న నేపథ్యంలో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్ నేతృత్వంలో మంగళవారం పట్టణంలో సభాస్థలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ బహిరంగ సభ సమావేశానికి అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో ఈ సభ ద్వారా నిరూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎడ్ల నర్సింహ గౌడ్, తులసీరాం నాయక్, సీనియర్ నాయకులు అమీనోద్దీన్, కౌన్సిలర్ రమేష్ రావు, నాయకులు బెల్లి బాలరాజు, బందపల్లి వెంకటయ్య, రవీందర్ రెడ్డి, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కోట్ల వెంకట రమణ నియమాపకం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి సీనియర్ సివిల్‌కోర్టులో తొలిపబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కోట్ల వెంకటరమణను నియమించారు. కల్వకుర్తి కోర్టులో గత 26 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తి చేపట్టి ఈ ప్రాంత వాసులకు సుపరిచితుడైన కే వెంకటరమణ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా (స్పెషల్‌పిపి)గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆయనను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మూడు సంవత్సరాలు సేవా అందించను న్నారు. తనకు న్యాయవాద వృత్తిలో అనుభవం ఉందని, ప్రభుత్వం తనకి అవకాశం కల్పించిందన్నారు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తనను నియమించడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా కల్వకుర్తి కోర్టు న్యాయవాదులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## కల్వకుర్తి పిడిఎస్‌యు నూతన కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పిడిఎస్ యు ఏర్పాటు చేసిన టౌన్ కమిటీని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడిగా ఎన్, కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షుడిగా అరవింద్, సహాయ కార్యదర్శిగా విశాంత్, కమిటీ సభ్యులుగా ఆదిత్య, శివలను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధతో గోరటి నరసింహ ఆరాధన మహోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరారం గ్రామంలో ని ప్రజాకవి వాగ్గేయ కారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తండ్రి యక్షగాన కళాకారుడు హటయోగి శ్రీ చెన్నదాసు ప్రియ శిష్యుడుగోరటి నరసింహ 17వ ఆరాధన ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం రాత్రి వెంకన్న ఇంటి వద్ద గురువు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. ఆయన ఇంటి వద్ద కలశం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భజన కీర్తనలతో యక్షగానాలతో సంకీర్తనలతో ఆటపాటలతో భజన బృందం కళాకారులు మంగళవారం తెల్లవారుజాము వరకు కళా ప్రదర్శన యక్షగానాలతో అలరించారు. అనంతరం పూజా కార్యక్రమం ముగించి తీర్థప్రసాదాలు ఇచ్చి కళాకారులు అందర్నీ ఘనంగా సన్మానించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరటి వెంకన్నతో పాటు గురువుఈశ్వరయ్య ఉపాధ్యాయుడు బాలస్వామి ఆంజనేయులు శ్రీశైలం కురుమూర్తి రఘు కుమార్ అంకాలు బాల పేరు ఈశ్వరయ్య వివిధ ప్రాంతాలను తీర్చిన కళాకారులు భజన బృందాల నాయకులు పాల్గొన్నారు.

## బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేద్దాం



**గండీడ్ మేజర్‌న్యూస్:** వెన్నచేడ్ గ్రామంలో సెప్టెంబర్ 30న నిర్వహించనున్న బహుజన బతుకమ్మ సంబరాల పోస్టర్ ను గండీడ్ మండల కేంద్రంలో విడుదల చేశారు. గండీడ్ మండలంలోని అన్ని పార్టీల నాయకులు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగల్ల భీమయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,రామ్ చంద్రారెడ్డి, సుదర్శన్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు, మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, దిగంబర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ దాడికి పేట వైద్యుల నిరసన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహబూబాబాద్ప్రభుత్వ కాలేజీ, జనరల్ ఆసుపత్రిలో డాక్టర్ ,వైద్య సిబ్బంది మీద జరిగిన దాడిని ఖండిస్తూ నారాయణపేటలో తెలంగాణ బోధన వైద్యుల సంఘం నారాయణపేట యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రి నారాయణపేట వైద్యులు ,వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు.చివరి దశలో ఒక అపస్మారక స్థితిలో 60 శాతం కన్నా తక్కువ ఆక్సిజన్ శాతం తో వచ్చిన 65 ఏళ్ల రోగికి వైద్యం చేసి బ్రతికించ దానికి ప్రయత్నించినందుకు బదులుగా వారి బంధువులు దాడులు చేయడం చాలా హేయమైన చర్య అనిదీనిని తీవ్రంగా ఖండించారు. వైద్యుడు ఏ రోగికి చెడు జరగాలని కోరుకోడు తనకు తెలిసిన వైద్య విజ్ఞానంతో ఉన్న సౌకర్యాలతో మంచి వైద్యాన్ని అందించడానికి చూస్తారని వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు కి ఆహ్వానం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు ఈనెల 26వ తేదీన అనగా శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో జరిగే చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ని చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి, మోనేష్, వెంకటేష్ నాయుడు, రాయపురం వీరేష్, శ్రీరాములు, గోవిందు, ప్రహ్లాద్, చిన్న యాదవ్, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**అలంపూర్ మేజర్‌న్యూస్:** వార్షికతనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ మంగళవారం శాంతి నగర్ పోలీసుస్టేషన్‌ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాంతి నగర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డీఎస్పీ, సిఐతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటెనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్తి సంబంధిత నేరాలకు సంబంధించి, అధికనేరాలుజరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌లుగా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఈ తనిఖీ లలో ఎస్పీ వెంబడి డిఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## మృతుడు మల్లారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్‌న్యూస్:** నాగపూర్‌గ్రామానికి చెందిన ముద్దం మల్లారెడ్డి (60) శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్యశీలా రెడ్డి, మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు లకి తెలియజేసారు. వారు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించి, బాధిత కుటుంబానికి 5వేల రూపాయలు పంపించి సానుభూతి తెలిపారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వేణు, కేశవులు, శ్రీశైలం, సుల్తాన్ అలీ, మధుకర్ రెడ్డి, ముద్దం గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సుబ్బా రెడ్డి, ముద్దం యాది రెడ్డి, ముద్దం ప్రతాప్ రెడ్డి, దొడ్డి రాముడు ఉన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య.




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి రజని ఆదేశాలనుసారం మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ఉమెన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు మిషను శిక్షణ పొందుతున్న మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీనెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా గృహింస నిరోధక చట్టం, పోష్ యాక్ట్ మరియు మెయింటెనెన్స్ కేసు గురించి మహిళలకు తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షణ నిర్వాకురాలు హసీనా బేగం మరియు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవాహ బొమ్మన మైన ఆంజనేయులు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ఎస్ సుభాష్ చంద్రబోస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోనే అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ కర్నె జంగయ్య, స్థానిక స్వయం సేవకులు తదితరులు ఉన్నారు.

## యువకుడు అదృశ్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యువకుడు అదృశ్యమైన సంఘటన లోకిరేవులో చోటుచేసుకుంది.ఏఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన కావలి ప్రవీణ్(23)అనే యువకుడు ఈనెల 20వ,తేదీన బయటికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తిరిగి రానందున,తల్లి సత్తెమ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.

# బండారు వారి వీధిలో గాయత్రీ దేవిగా దుర్గాదేవి

## -మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ, నరేందర్ సతీష్ పర్యవేక్షణలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



**వనపర్తి, మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రులను సందర్భంగా వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ మండపాల్లో దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం రెండవ రోజు అయిన అమ్మవారిని భక్తులకు నచ్చిన రూపాల్లో అలంకరించి పూజించారు. వాసవి కన్యకా పరమేశ్వరి, చౌడేశ్వరి దేవి, రామాలయంలో, బసవన్న గడ్డ శివాలయం, కృష్ణదేవరాయ నగర్, అమ్మవారు గాయత్రీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని గోపాల్పేట రోడ్డు 15వ వార్డులో గల బండారు వీధిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ప్రతిమకు ప్రవీణ్ అర్చన దంపతులు అమ్మవారికి కుంకుమార్చన, లలిత సహస్ర నామార్చన చేశారు. భక్తులకు మండపంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రతిరోజు వివిధ రూపాల్లో అమ్మవారిని ఆరాధిస్తూ నవరాత్రులు ముగిసే వరకు నిత్యాన్న దాన కార్యక్రమాలు చేపడతామని మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ, బండారు నరేందర్, బండారు సతీష్, భవానీ దీక్షపరులు, మండప నిర్వాహకులు తెలిపారు. అనంతరం మండపంలో పలువురు మహిళలు ప్రత్యేకంగా అమ్మవారికి అర్చనలు చేసి వేద పండితుల, భవానీ దీక్షపరుల ఆశీర్వచనం పొందారు. కార్యక్రమంలో బండారు వీధి మండప నిర్వాహకులు బండారు సతీష్, బండారు నరేందర్, గంగాధర్, బండారు ప్రవీణ్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష కమిటీ మున్సిపల్ కార్యాలయాన్ని సమస్యలపై ముట్టడించిన స్పందించని ఐజ మున్సిపల్ కమిషనర్



**ఐజ మేజర్ న్యూస్:** గత వారం రోజుల క్రితం జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ అఖిలపక్ష కమిటీ మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించిన సంగతి తెలిసిందే. పట్టణములో పేరుకుపోయిన పలు సమస్యలు, సిసి రోడ్ల సమస్య, ఇండ్ల మధ్యన ఉన్న కంప చెట్లను తొలగించాలని ఎక్కడికక్కడే మడుగుల్లా తలపిస్తున్న మురుగు నీటిని తొలగించే సమస్యను పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడి జరిగింది. అయినా ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్ కనీసం మీడియా పరంగా కూడా స్పందించలేదు. గ్రామ ప్రజలకు ఎటువంటి వివరణ ఇవ్వకపోవడం చూస్తుంటే ఆయనకు ఎటువంటి ప్రజల పట్ల బాధ్యత ఉందో అర్థమవుతుంది. అనేక సమస్యలపై పోరాడుతున్న అఖిలపక్ష నాయకులు కమిషనర్ తో మాట్లాడాలని చర్చించాలని చేసిన ప్రయత్నాలు ఏవి ఇంతవరకు ఫలించకపోవడం దారుణం. ఐజ పట్టణ పౌరులు అఖిలపక్ష కమిటీ ఈరోజు అఖిలపక్ష కమిటీ సమావేశమై ఈ విషయంపై తీవ్రంగా స్పందించి వెంటనే కమిషనర్ స్పందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో చాకలి ఆంజనేయులు, జగపతి రెడ్డి, నాగరదొడ్డి వెంకటరాములు, దండోరా ఆంజనేయులు, తాహేర్, రంగు మద్దిలేటి, శరణప్ప, పులికల్ భీమన్న, నాగర్ దొడ్డి కిరణ్, దితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఊరట



**గద్వాల ప్రతినిధి మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర శ్రీ కాళికమ్మ దేవాలయంలోని కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు ను హర్షిస్తూ ప్రజలు చిరు వ్యాపారస్తులు, వర్తక సంఘాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మరియు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి హాజరై మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోదీ , ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ జీఎస్టీ స్లాబ్‌లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. కొత్త జీఎస్టీస్లాబ్‌లు అమలులోకి వచ్చిన సందర్భంగా, ప్రజలు, చిరు వ్యాపారులకు జీఎస్టీ తగ్గింపు ను హర్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థ మరింత విస్తృతంగా, పారదర్శకంగా మారుతుందని, అలాగే చిన్న వ్యాపారుల వృద్ధి మరింత పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సరళీకరణ నిర్ణయం తీసుకోవడం వల్ల దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు వాహనదారులకు యువతి, యువకులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని రకాలుగా ప్రయోజనం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయత్నాలు చేస్తుందని తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా జీఎస్టీ సరళీకరణ నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జీఎస్టీ జిల్లా కో కన్వీనర్ అక్కల రమాదేవి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ శంకర జిల్లా అధ్యక్షులు సుదర్శన్ శంకర్ చారి గద్వాల్లోని అన్ని వర్తక సంఘాల నాయకులు హాజరయ్యారు.

# సీఎంఆర్ ధాన్యానికి బ్యాంక్ బ్యాంకు గ్యారంటీ అందించాలి

## - రెవిన్యూ అదనపు కలెక్టర్ మధుసూద న్ నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్న్యూస్:** రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి వారి మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో రైస్ మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ గ్యారంటీ సమర్పించుకుంటే వారికి ధాన్యము కేటాయించడం జరగదని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఖరీఫ్, రబీ 2024-25 సీజన్‌లోని సి ఎం ఆర్ పురోగతిని సమీక్షించి, గడువులోగా డెలివరీలను వేగవంతం చేయాలని సూచించారు. సి. ఎం .ఆర్ బకాయి ఎక్కువ ఉన్న మిల్లర్లందరు మిల్ ను రెండు షిప్టుల్లో అనగా రోజుకి 16 గంటలు ఆపరేట్ చేయాలని వాటికి సంబందించిన కరెంట్ బిల్ లను వెరిఫై చేసి రిపోర్ట్ లను పంపాలని పౌర సరఫరాల శాఖ డి.టి.లను ఆదేశించారు ఎన్ఫోర్స్మెంట్ డి.టి.లకు సీఎంఆర్ ని ప్రతి రోజు మిల్లు యొక్క కెపాసిటీ ప్రకారం డెలివరీ చేపించేలా వారికి టార్గెట్ ని నిర్ణయించడం జరిగింది. ఏ మిల్లులో అయినా ధాన్యము విషయం లో తేడా వస్తే సంబంధిత డి టి ( ఎన్ఫోర్స్మెంట్) లపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించడం జరిగింది. సమావేశంలో జిల్లా పూర్వసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్, పౌరసరఫరా శాఖ డీ.టి.లు తదితరులు పాల్గొన్నారు

## 25 న దేవరకద్ర పట్టణానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర పట్టణ కేంద్రానికి మందకృష్ణ మాదిగ ఈనెల 25న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని జాతీయ ఉపాధ్యక్షులు నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల పెన్షన్ 6000కు మరియు వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 25న దేవరకద్ర పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ గార్డెన్ మార్కెట్ యార్డ్ ఎదురుగా కోయిల్ సార్ రోడ్ లో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ మరియు బికె నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు శ్రీనివాస్ గార్డెన్ లో జరిగే మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు..

## అన్నపై తమ్ముడు దాడి

**నవాబుపేట్ మేజర్న్యూస్:** అన్నపైతమ్ముడు దాడి చేసిన సంఘటన కూచూరులో చోటు చేసుకుంది. ఏఎస్ఐ జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కూచూర్ గ్రామానికి చెందిన గడ్డం రామచంద్రయ్య (48) అనే వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లా లింగాలలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా రామచంద్రయ్యకు,తన సొంత తమ్ముడు వెంకటయ్యలకు సంసారం విషయంలో పొలం విషయంలో 2019గొడవ జరగగా రామచంద్రయ్య వెంకటయ్య పైన అప్పట్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని కక్ష పెంచుకున్న వెంకటయ్య ఈనెల 21వ,తేదీన ఇంటి దగ్గర ఉన్న రామచంద్రయ్య పై తన తమ్ముడు వెంకటయ్య, తమ్ముని కుమారుడు అజయ్,వెంకటయ్య భార్య చిన్నమ్మలు సామూహికంగా రామచంద్రయ్యపై గొడ్డలి,రాళ్లతో దాడి చేయగా,రామచంద్రయ్యకు బలమైన గాయాలు కాగా,వారి నుండి విడిపించడానికి రామచంద్రయ్య మామ శ్రీకిషన్,భార్య లత,అత్త కొండలమ్మలు రాగా,వారిని కూడా బూతులు తిడుతూ దాడి చేశారని,గాయాల పాలైన రామచంద్రయ్య,కిషన్ లను చికిత్స నిమిత్తం జిల్లా ఎస్వీఎస్ ఆసుపత్రిలో చేర్పించగా రామచంద్రయ్యకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని కేర్ ఆస్పత్రికి తరలించినట్లు, పాత కక్ష మనసులో పెట్టుకొని దాడి చేసిన వెంకటయ్యపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రామచంద్రయ్య మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్దన్ తెలిపారు.

## సాయుధ రైతాంగ పోరాటంపై రేపు సదస్సు కవిత గానం

**పాలమూరు మేజర్ న్యూస్:** రేపు జిల్లా కేంద్రంలోని జలజం జూనియర్ కళాశాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై సదస్సు,కవితా గానం, ఛాయాచిత్రాల ప్రదర్శన ఉంటుందని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ఎం. డీ.ఖాజా మైనుద్దీన్ , తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ వి. కురుమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా విజ్ఞాన దర్శిని, టిపిఎస్కే వ్యవస్థాపకులు టిరమేష్, ఎస్‌డబ్ల్యూఎఫ్ ,రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు హాజరుకానున్నారని తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సదస్సు ప్రారంభం కానున్నదని కవులు కళాకారులు, సాహితీవేత్తలు, అభ్యుదయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.


## హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణపై కళాజాత విస్తృత ప్రచారం

### - జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ పై స్వరమాధురి కళాజాత బృందంచే నాగర్కర్నూల్ జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టరేట్‌ఆవరణలో స్వరమాధురి జానపద కళాబృందం చే నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ పై అవగాహన పెంచుకోవడం వలన హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధిని అరికట్టగలమని, 23 నుంచి 26 వ తేదీ వరకు నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతంలో కళాజాత బృందం చే పాటలు, రోల్ ప్లే ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్వరమాధురి జానపద చాలా బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేణుయ్య, దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, రవీందర్ రెడ్డి, సాయికుమార్, స్వరమాధురి కళాజాత బృంద టీం లీడర్ బి. శ్రీనివాసులు, పర్యవేక్షకులు విజయ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నల్ల బెల్లం పట్టివేత



**లింగాల,మేజర్ న్యూస్:** నిషేధిత నాటుసారా క్రయ విక్రయాలు జరిపిన చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ సిఐ సుబ్రహ్మణ్యం అన్నారు. నల్ల బెల్లం అక్రమంగా తరలిస్తున్న ను మంగళవారం లింగాల తహసిల్దార్ పాండు నాయక్ ముందు రెండు లక్షలకు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి లోని మగ్దుంపూర్ చౌరస్తా వద్ద భారీగా నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి లింగాల మండల కేంద్రానికి చెందిన నల్ల పోతుల హరీష్ అనే వ్యక్తి 900 కేజీల నల్లబెల్లాన్ని ఆటోలో తరలిస్తుండగా ఎక్సైజ్ స్పెషల్ పార్టీ టీం వాహనాన్ని గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. సారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక తదితర వస్తువులు అమ్మకాలు సాగించిన వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన రక్తదానం
### - యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని ప్రాణాలను రక్షించేందుకు అత్యవసర పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ దానం చేసి, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు రక్తదాతలు శరత్ చంద్ర మరియు రవికుమార్. రెడ్ క్రాస్ మరియు యువశక్తి సంస్థల పిలుపు మేరకు వెంటనే స్పందించిన ఈ ఇద్దరు యువకులు, అత్యవసర సమయానికి ప్లేట్‌లెట్స్ అందజేసి బాధితుని ప్రాణాలను కాపాడటంలో ప్రాణదాతలుగా మారడం ఎంతో గొప్ప విషయం. ఈ సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మాట్లాడుతూ “శరత్ చంద్ర, రవికుమార్ లాంటి యువకులు సమాజానికి నిజమైన ఆదర్శం. తమ వ్యక్తిగత అవసరాలను పక్కన పెట్టి, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం మనందరికీ ప్రేరణ. రక్తదానం, ప్లేట్‌లెట్స్ దానం అనేది కేవలం ఒక సహాయం మాత్రమే కాదు, అది ప్రాణాలను కాపాడే పవిత్రమైన కర్తవ్యం. ఇలాంటి సేవాభావం ప్రతి ఒక్కరిలో పెరగాలి. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడాన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి” అని పిలుపునిచ్చారు. యువశక్తి నాగర్‌కర్నూల్ అధ్యక్షుడు మహేందర్ కూడా రక్తదాతల సేవాభావాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మంది ఇలాంటిమహత్తరకార్యక్రమాలకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ




**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎస్బిఐ ఫౌండేషన్ మరియు భవిష్యత్తు భారత్ సంస్థల ఆధ్వర్యంలో 47 క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యునాని డాక్టర్ నరేంద్రనాథ్, సిహెచ్ఓ శ్రీనివాస్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ నరేంద్రనాథ్ మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తుల కోసం ఎన్జీవోలు ముందుకు రావడం అభినందనీయమైన విషయం. రోగులు డాక్టర్ సూచనలు క్రమంగా పాటించాలి. ప్రతి రోజు మందులు తీసుకోవడం, ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి.వి. శ్రీనివాస్, ఎం.ఎల్.హెచ్.పి. శ్రీకాంత్, ఎస్.ఎన్.ఓ. దుర్గమ్మ, ఫార్మాసిస్ట్ సంపత్ కుమార్, అటెండర్లు అలివేల, శివ, భవిష్యత్ భారత్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ సాజిద్ అలీ, హనుమంతు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వారు రోగులను పర్యవేక్షించి, కిట్లు సరైన వ్యక్తులకు అందించబడేలా చూసారు కిట్లలో ప్రోటీన్, విటమిన్లు, మరియు ఇతర అవసరమైన పోషకాలు ఉండటంతో, రోగుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో ఇది పెద్ద సహాయం అవుతుందని వైద్య అధికారులు తెలిపారు. ప్రతి సంవత్సరం క్షయ వ్యాధి రోగుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో, సామాజిక సంస్థల సహకారం ముఖ్యమని వైద్యులు, అధికారులు అన్నారు. భవిష్యత్తు భారత్, ఎస్బిఐ ఫౌండేషన్ వంటి సంస్థలు ఇలా రోగుల పట్ల శ్రద్ధ చూపించడం, సామాజిక బాధ్యతను అవలంబించడం స్థానికులకు ఆదర్శంగా ఉంటుందని తెలిపారు.

## నిషేధిత జాబితాలో ఉన్న భూములను.. మరియు వక్బుములను గుర్తించి వెంటనే నివేదిక అందజేయండి
### - జాయింట్ కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్

**వనపర్తి కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నిషేధిత జాబితాలోని భూములను, వక్ఫ్ భూములను గుర్తించి నివేదిక ఇవ్వాలని సి.సి.ఎల్.ఎ రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), ఆర్డీఓ లు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిషేధిత భూ జాబితా, రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన పెండింగ్ భూ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. కొత్తగా సర్వేటర్లను తీసుకోవడం జరిగిందని, జిల్లాలో ఉన్న నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, వక్ఫ్ భూములు సర్వే చేయించి ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 121 ప్రకారం నిర్ణిత ప్రొఫార్మాలో పూరించి నివేదికలు పంపించాలని సూచించారు. అదేవిధంగా రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన భూ దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సాదా బైనామా, అసైన్డ్ ల్యాండ్ దరఖాస్తులకు నోటీస్‌లు జారీచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యానాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎ.డి సర్వే ల్యాండ్ బాలకృష్ణ, ఎ.ఒభానుప్రకాష్, సెక్షన్‌సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# దేవాదాయ ఇనామి భూమిపై కన్నేసిన కబ్జాదారులు

### - చోద్యం చూస్తున్న ఎండో మెంట్ శాఖ - ఇరు పార్టీల రాజకీయ నేతల కుట్రలు
### - ఎలాంటి సంబంధం లేని వ్యక్తి పేరుపై దత్త పుత్రుడు గా చూపుతూ ఇనామీ భూమి రిజిస్ట్రేషన్
### - కబ్జాదారుల నుండి భూమిని కాపాడాలని గ్రామస్తుల ఆందోళన



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలహళ్లి గ్రామంలో రాజకీయ నాయకులు అండదండలతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఇనామి భూమి ఆక్రమణకు గురైందని వెంటనే కబ్జాకు గురైన భూమిని కాపాడాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. నీలహళ్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ భూమి సర్వే నంబర్ 335 పైకిలో గల5 ఎకరాల 16 గుంటల ఇనామి భూమిని1963 నుండి దేవాలయం భూమిగా కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం రాజకీయ నాయకులు అండదండలతో అట్టి భూమిని కాజెయడానికి కుట్ర చేస్తున్నారని కబ్జా కోరులు దీనిపై కన్నేసి ప్లాట్లుగా ఏర్పాటు చేయడం కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ కబ్జాకు గురైన అట్టి స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 335 సర్వేనెంబరులోని 5ఎకరాల 16 గుంటల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఇనామి భూమిని ఇరువర్గాల రాజకీయ పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుస్తూ కబ్జాకు పాల్పడడమే కాక గ్రామ ప్రజలను నయవంచనకు గురి చేస్తూ అన్యాయానికి ఒడిగట్టారని ధ్వజమెత్తారు. ఎవరైతే శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి పూజారిగా సేవ చేస్తారో అలాంటి వారికి ఈ భూమి ఉపాధికై వ్యవసాయం చేసుకొనుటకు అవకాశం ఉంటుందని 25 సంవత్సరాలకు పైగా ఈ భూమి పైకి ఎవరూ రాలేదని, ఇదే తరుణంలో రాజకీయ నాయకులు ఏకమై కుట్రకు పాల్పడి ఇనామి భూమిలో రాత్రికి రాత్రే కంప పొదల్లను తొలగించి పోలీసుల పహారా మధ్య అట్టి భూమిని చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డారు. పట్టణంలో జరుగుతున్న కబ్జా ఇప్పుడు గ్రామాలకు పాకిందని, ఈ వ్యవహారం అంతా స్థానిక పాలకుల చేతుల ద్వారా జరుగుతుందని, దేవస్థానానికి సంబంధించిన భూమిని అమ్మిన తరువాత తిరిగి గ్రామానికి కొంత డబ్బులు గుడి కి ఇస్తామని ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఇరు వర్గాలైన ఎమ్మెల్యే అనుచరులు మరియు డీకే అరుణమ్మ అనుచరులు చేతులు కలిపి కొత్త డ్రామాకు సిద్ధమయ్యారని అన్నారు. కబ్జాకు గురైన ఇనామి భూమి వ్యవహారంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్తుల తరపున పోరాటం చేస్తామని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1963 నుండి కుడా 2023 దాకా కిడమతి ఇనామ్ గా అలాగే పొజిషన్ లో ఎవరు లేరని ఎవరినైతే దత్తపుత్రుడు గా చూపిస్తున్నారో ఆయన ను ఎప్పుడు గ్రామస్తులు చూడలేదని నిజానికి మూడు తరాల నుండి బోయ కులానికి చెందిన జంగిలప్ప కుటుంబానకి చెందిన వారు గ్రామం లోని ఆంజనేయ స్వామి కు పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, ఉపాధ్యక్షులు మునెప్ప, అడివి ఆంజనేయులు, రాము, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, జగదీష్,మని, వెంకటేష్, శ్రీరామ్, చంద్ర శేఖర్, మల్లేష్, చిలుక మునెప్ప,ఆంజనేయులు, గట్టు,మల్దకల్ మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు,బి.విష్ణు,మల్దకల్ చిన్నరాముడు,తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఐవిఎయిడ్స్ పై అవగాహన కళాజాత ప్రదర్శన



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రం బస్ స్టాండ్ దగ్గర మంగళవారం ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా దిశా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, టిఎస్పిఎస్సి ఎస్ ఆదేశాల మేరకు స్వరామాధురి కల్చరల్ అకాడమీ కళాకారులు, వై ఆర్ జి కేర్ సంస్థ మరియు ఇతర సాంఘీక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారులు పాటలు, నాటక ప్రదర్శనలు, స్కిట్‌ల ద్వారా ప్రజలకు హెచ్ఐవి గురించి వివరించారు. ముఖ్యంగా, హెచ్ఐవి నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని, కలుషితమైన సూదులు వాడకూడదని, హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోకూడదని, హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో కండోమ్ ఉపయోగించాల్సిందని వివరించారు. అలాగే, తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే, ఆసుపత్రిలో నిర్దిష్ట పరిశీలన ద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకొని, హెచ్ఐవి పరిస్థితి తెలుసుకోవాలని, హెచ్ఐవి సోకిన వ్యక్తులు భయపడకుండా, మందుల ద్వారా జీవితకాలంస్పష్టం చేశారు పెంచుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వరామాధురి కల్చరల్ అకాడమీ కళాకారులు, టీజీ ఎస్ఏసీఎస్ స్టేట్ రిసోర్స్ పర్సన్ మాదుగుల నర్సింహా, టంకర శ్రీనివాస్, యాదగిరి, రాజు, విజయలక్ష్మి, శ్రీను, వైఆర్‌జికేర్ సంస్థ డిఆర్‌పి శ్రీకాంత్ రెడ్డి, సూపర్ వైసార్ రామకృష్ణ, సి ఎల్ డబ్ల్యూ నాగరాజు, ఎంఆర్‌డిఎస్ఐటి, ఓఆర్‌డబ్ల్యు బాలపిరు, ఆశ వర్కర్స్ మరియు 170 మందికి పైగా స్థానికులు పాల్గొన్నారు. స్థానికులు మరియు పాల్గొన్నవారు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, భయరహిత జీవితాన్ని కొనసాగించుకోవడం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన పొందినట్లు తెలిపారు.

## ఘనంగా సాహితీ, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్ :** పలువురు సాహితీవేత్తలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఘనంగా సాహితీ పురస్కారాలు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ,ప్రమీల శక్తి పీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రముఖ కవి ఓయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రజా కవి కాళోజీ 112 వ జయంతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137 వ జయంతి, తెలంగాణ సాహితి దిగ్గజం ఆచార్య పాకాల యశోద రెడ్డి 97వ జయంతి సందర్భంగా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖపూర్ అధ్యక్షులు ఆచార్య మసన చిన్నప్ప పాల్గొని సాహితీ రంగం, విద్యారంగం, విశిష్ట సేవలందించి కవులు, రచయితలు, ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల జయంతి సందర్భంగా పురస్కారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ మహిళా సాహిత్య సంస్కృతిక సంస్థ, ప్రమీల శక్తి పీఠం సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతా రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డికి కాళోజీ సాహిత్య పురస్కారం, తెలుగు జానపద సాహిత్య పరిషత్ అధ్యక్షులు డాక్టర్ చింతపల్లి వసుంధర రెడ్డికి సాహితీ పురస్కారం, ప్రశంస పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు మరికొంతమంది సాహితీవేత్తలు, బోధనా రంగంలో విశేష కృషి చేస్తున్న 25 మంది ఉపాధ్యాయులకు పూలమాలలు , శాలువాలతో, జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. పురస్కారాలు అందుకున్న వారిలో కే.పద్మ, మాధవి, పరంజ్యోతి, రాజారెడ్డి, సర్వస్వతీ ఉన్నారు. కార్యక్రమంలో ప్రమీల రెడ్డి లక్ష్మణ్ గౌడ్, బాలస్వామి, చందోజీ,గన్నోజి శ్రీనివాస చారి, సభ్యులు అనురాధ,కృష్ణవేణి, సత్యవతి,పద్మావతి, సక్కుబాయి, భారతి సాహితివేత్తలు, కవులు పాల్గొన్నారు. సాహితీవేత్తలు,ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం : కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మాదిరి మాక్ తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం ఘనంగా జరిగింది. ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు, కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి నర్సింహులు అధ్యక్షతన కళాశాలనిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల పురోగతి, హాజరు శాతం, వెనుకబడిన విద్యార్థులపై తీసుకోవాల్సిన శ్రద్ధ వంటి అంశాలను చర్చించారు. సమావేశం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు కలిసి ఈ నెల 26వ తేదీ, శుక్రవారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కోసం ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు రమేష్, విజయ్, శివ కుమార్, రవీందర్ రెడ్డి, రాముడు, అల్తాఫ్, కురుమయ్య, సౌజన్య, శివ లీల తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల విజయానికి కావలసిన సహకారం, శ్రద్ధ, సానుకూల మార్గదర్శకతపై సమగ్ర అవగాహన కల్పించడంపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పేదల సంక్షేమానికి పెద్దపీట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవిఎన్‌రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎనుముల కృష్ణారెడ్డితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. గ్రామానికి ప్రత్యేక కోటా కింద 324 ఇందిరమ్మ ఇండ్లు 99 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాలికల సంరక్షణ, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** పోషణ మాసం, బేటి బచావో – బేటి పడావో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమం అదే విధంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను కలెక్టర్ తనఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం, లోపం వల్ల జరిగే అనర్థాల పై కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాలలోపు ప్రతి అమ్మాయి చదువులోనే కొనసాగే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహించే పరిస్థితులు ఉంటే ముందే అరికట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి. ఒ రాంబాబు, సి.డి.పి. ఒ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు సెలవుల్లో తరగతులు నిర్వహించిన పాఠశాలకు మెమో జారీ



**ఐజ మేజర్‌న్యూస్:** ఐజ మండల కేంద్రంలోని బిజిఆర్‌హై స్కూల్ యాజమాన్యానికి సెలవుల్లో తరగతులు నిర్వహించిన కారణంగా మెమో జారీ చేసిన ఎంఈఓ మాట్లాడుతూ జోగులాంబ జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో బిజిఆర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం దసరా సెలవుల్లో స్పెషల్ క్లాసుల పేరుతో విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, వారి పసి హృదయాలను మానసికంగా దెబ్బతిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నరంటు సోమవారం ఏబీవీపీ నాయకులు, సోషల్ మీడియాలో ఆందోళనలు చేసినందుకు గాను ఈరోజు చర్య తీసుకుంటున్నాం అని అన్నారు. అనంతరం బి జి ఆర్ హై స్కూల్ యాజమాన్యానికి ఎంఈఓ డి.రాములు మెమో జారీ చేశారు. ప్రైవేటు పాఠశాలలు దసరా సెలవుల్లో క్లాసులు నిర్వహించకూడదని ప్రభుత్వపరంగా మీటింగ్లు పెట్టి హెచ్చరించిన మళ్లీ క్లాసులు నిర్వహించారు. మీ పై చర్యలు ఎందుకు తీసుకోకూడదో, మీరు మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు. లేనిచో కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ పేర్కొన్నారు.

# పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి శస్త్రసికిత్సలు చేయించడం ద్వారా చిన్నారులకు కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
- హృద్రోగ వైద్య శిబిరానికి 36 మంది చిన్నారులు హాజరు
- 15 మందిని శస్త్రసికిత్సలకు రెఫర్ చేసిన వైద్యులు
- త్వరలోనే సిద్దిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్ లో 15 మంది చిన్నారులకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం
- డాక్టర్ జగన్నాధ శర్మ



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి, సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్ (సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు) పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్. కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలుతీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 36 మంది పిల్లలకు హృద్రోగ పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి హృదయ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి త్వరలోనే సిద్ధిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యసాయి ఆసుపత్రి హృద్రోగ వదిద్యుడు డా. జగన్నాథ శర్మ మాట్లాడుతూ కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ అనేది పిల్లలు పుట్టినప్పటి నుంచే హృదయంలో ఉండే నిర్మాణ లోపం వల్ల వస్తుందని, ఇది హృదయంలోని రక్తనాళాలు, వాల్వులు లేదా గోడలలో ఉండే లోపాల వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరగకపోవడం వలన ఉత్పన్నమవుతుందనీ అన్నారు. లక్షణాలు శిశువు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం వేగంగా అలసిపోవడం పెరుగుదల మందగించడం పెదవులు, గోళ్లు నీలి రంగులోకి మారడం (సయానోసిస్) వంటి లక్షణాలు ఉన్నాయన్నారు. చికిత్స స్వల్ప లోపాలు ఉన్నవారికి సాధారణ మందులు లేదా పర్యవేక్షణ సరిపోతుంది. తీవ్రమైన లోపాలు ఉన్నవారికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది. సమయానుకూలంగా చికిత్స పొందితే పిల్లలు ఆరోగ్యంగా సాధారణజీవితంగడపగలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి

**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కొడంగల్ నియోజకవర్గ ములో విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి చేస్తున్నారని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం కోస్గి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కాడ అధికారి వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వఆసుపత్రిలో చేపట్టనున్న మార్చురీ భవనం, వెయిటింగ్ హాల్, మరియు ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా ఉర్దూ మీడియం అదనపు తరగతి గదును, ఏ డిఈ విద్యుత్ కార్యాలయమును కాడ అధికారి వెంకట్ రెడ్డి డిఇఓ గోవిందరాజులతో కలిసి ప్రారంభం చేశారు. ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. తెలంగాణ లో విద్యా వైద్య రంగాలకు ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి గోవిందరాజులు, విద్యుత్ శాఖ ఎస్ ఈ వెంకటరమణ, డి ఈ బిఎల్ నరసింహారావు, పి ఎ సి ఎస్ చైర్మన్ భీం రెడ్డీ,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెజ్జు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుడుం శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి శ్రీనివాస్, రాస్నమ్ బాలరాజ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, నాయకులు మాస్టర్ శ్రీను, ఇద్రిస్, టెంటు నరసింహులు, మైపాల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఏడిఈ సుధారాణి, ఏఈ వెంకటేష్,మండల విద్యాధికారి శంకర్ నాయక్ ,ఆసిఫ్,హాజీ,ఫిరోజ్, సలీం,ఎజాజ్ తదితరులున్నారు.



# యూరియా కోసం రైతుల తోపులాట



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** యూరియా టోకెన్ల కోసం రైతుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మంగళవారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి 450యూరియా బస్తాలు వస్తున్నట్లు సమాచారం అందుకున్న మండల రైతులు,మహిళలు చాలామంది రైతు వేదిక దగ్గరికి చేరుకొని టోకెన్స్ కోసం ఉదయ 5గంటల నుంచి క్యూలైన్లో నిలుచున్నారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తన సిబ్బందితో టోకన్స్ అందించడానికి సిద్ధం కాగా రైతులు ఆందోళన చెందడంతో టోకెన్లు పోలీస్ సిబ్బందికి అప్పగించడం జరిగింది. పోలీస్ సిబ్బంది టోకెన్స్ పంపిణీ సమయంలో రైతుల మధ్య తోపులాట చోటు చేసుకుంది,కాగా ఇచ్చిన టోకెన్స్ కు సంబంధించిన యూరియా రాకపోవడంతో మండల సింగల్ విండో కార్యాలయం దగ్గర రైతులు సాయంత్రం వరకు ఎదురుచూస్తూ కూర్చున్నారు. ఈ విషయంపై సింగిల్ విండో కార్యదర్శి హన్మంతుని వివరణ కోరగా ఇంకా యూరియా రాలేదని బుధవారం ఉదయం టోకెన్ ఇచ్చిన వారికి యూరియా పంపిణీ చేస్తామని చెప్పారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757